# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV
www.MHRtv.com

మెదక్ | సంపుటి: 18 సంచిక: 64 | బుధవారం, 20 నవంబర్ 2024 | పేజీలు: 06 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com






## కేసీఆర్.. రాహుల్ గాంధీని చూసి
# బుద్ధి తెచ్చుకో

మూడుసార్లు అధికారం దక్కకపోయినా.. ప్రజల మధ్యే ఉన్నారు

నిన్ను ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడవా?

ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన బాధ్యతను ఎందుకు నిర్వర్తించట్లే..

తెలంగాణను వ్యతిరేకించిన ప్రధాని మోడీకి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఊడిగం చేస్తుండు

కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

దుర్బుద్ధితో అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకోం

ప్రజా పాలన విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను వృద్ధిలోకి తీసుకొచ్చినట్లేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ జిల్లా మంత్రి, ఇన్‌ఛార్జ్ మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులను సాధించుకున్నారని చెప్పారు. ఏడాది పాలన పూర్తి సందర్భంగా హనుమకొండలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన విజయోత్సవ సభలో సీఎం పాల్గొన్నారు. విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారనున్నాయన్నారు. చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు ఒకే ఒక ఎయిర్‌పోర్టు ఉందన్నారు. గత ప్రభుత్వం చేయలేని పనులు తాము

మిగతా 2లో..

## కాళోజీ కళాక్షేత్రం భవనం ప్రారంభం

ప్రజాకవి కాళోజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి



02

## అబద్ధాల పునాదులపై
# రేవంత్ పాలన

### కాంగ్రెస్ సంబురాలు చూసి జనం నవ్వుకుంటున్నారు

సర్కార్ అన్ని రంగాల్లో విఫలమైంది

లగచర్లలో తనపై దాడి జరగలేదని కలెక్టరే చెప్పారు

మరీ రైతులను ఎందుకు హింసిస్తున్నారు

మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

కాంగ్రెస్ సంబురాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'కాంగ్రెస్ అబద్ధాల పునాదుల మీద రేవంత్‌రెడ్డి పాలన

మిగతా 2లో..



## రేవంత్‌రెడ్డి వదురుబోతు తనంతో
# ఒరిగేదేమీ లేదు..

కేసీఆర్ నామస్మరణ చేసినంత మాత్రాన నీ పాపం పోదు

ఆయన వంటి గొప్ప వ్యక్తి రేవంత్‌కు జీవితంలో అర్థం కాడు

11 నెలల పాలనలో సీఎం నోటి నుంచి బూతులు తప్ప నీతులు రాలేదు

మాజీ మంత్రి హరీశ్‌రావు

02





02

## పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట..

చర్లపల్లి జైలులో నరేందర్‌రెడ్డికి ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలని ఆదేశం

ఇంటి భోజనానికి అనుమతించాలని హైకోర్టు ఆదేశం

## అధికారులు తప్పు చేసినా.. చర్యలు తీసుకుంటాం

మాజీ ఎమ్మెల్యే కాటసాని ఆక్రమణలకు పాల్పడ్డారని ఫిర్యాదులందాయి

విచారణ చేసి నిజం అని తేలితే చర్యలు తీసుకుంటాం

హైడ్రా కమిషనర్ రంగనాథ్

అమీన్‌పూర్ పెద్ద చెరువు సందర్శన

02





02

## ఖబడ్దార్ రేవంత్‌రెడ్డి.. రాకెట్ వేగంతో తిరిగొస్తా

పోలీసుల ఎదుట లొంగిపోయిన కీలక నిందితుడు

రైతుల పక్షాన పోరాడుతాను

మీడియాతో లగచర్ల కీలక నిందితుడు సురేశ్

## కేటీఆర్ ఢిల్లీలో డ్రామాలాడుతున్నాడు

రైతులను అధికారులపైకి రెచ్చగొట్టింది కేటీఆరే

పదేళ్లు అధికారం ఇస్తే ఏం చేశారో చెప్పండి

లగచర్ల ఘటన ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి

కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి



**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీలో డ్రామాలాడుతున్నారని కాంగ్రెస్ లోక్ సభ సభ్యుడు మల్లు రవి ఆగ్రహం వ్యక్తం

మిగతా 2లో..



## ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించండి

నాగాలాండ్‌లో 'సంపూర్ణతా అభియాన్'పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమీక్ష


మారుమూల ప్రాంతాల ప్రజలు సమస్యలపై అధికారులతో భేటీ

కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన నాగాలాండ్ డీజీపీ

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

నాగాలాండ్ సహా వెనుకబడిన ఈశాన్య రాష్ట్రాలను సమగ్రాభివృద్ధి చేసేందుకు నరేంద్రమోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా నాగాలాండ్‌లో పర్యటిస్తున్న బండి సంజయ్ అందులో భాగంగా మంగళవారం మొకాక్ చుంగ్

మిగతా 2లో..



## కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ జీవో రద్దు

కాలేజీల్లో లెక్చరర్లను క్రమబద్ధికరిస్తూ గత ప్రభుత్వం జీవో

క్రమబద్ధీకరణపై హైకోర్టులో నిరుద్యోగుల పిటిషన్

సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవోను రద్దు చేసిన హైకోర్టు


02



## కాళోజి కళాక్షేత్రం భవనం ప్రారంభం

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

వరంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా కాళోజి కళాక్షేత్రం భవనాన్ని ప్రారంభించారు. అంతేకాకుండా.. కాళోజీ కళాక్షేత్రంలో కాళోజీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం కళాక్షేత్రంలోని గ్యాలరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు పాల్గొన్నారు. అంతేకాకుండా డిజిటల్ పద్ధతిలో వరంగల్‌లో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు.



## కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ జీవో రద్దు

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ జారీ చేసిన జీవోను తెలంగాణ హైకోర్టు రద్దు చేసింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్లను గత ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. అయితే నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించారంటూ పలువురు నిరుద్యోగులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిని విచారించిన న్యాయస్థానం సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను కొట్టివేసింది. తెలంగాణలోని మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5,544 కాంట్రాక్ట్ ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 2,909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు (ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు ఉన్నారు. అంతేకాదు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలో 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నిషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు ఉన్నారు.

## గ్రేటర్‌లో చెత్త శుద్ధీకరణ

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

రాంపూర్ డంపింగ్ యార్డులో బయోమైనింగ్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనులు ప్రారంభమై రెండేళ్లవుతున్నా సగం కూడా పూర్తి కాలేదు. 4 లక్షల టన్నులకు పైగా చెత్త పేరుకుపోయింది. డంపింగ్ యార్డు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నగరంలో నిత్యం 500 టన్నుల చెత్త పోగవుతున్నా ఆధునిక పద్ధతుల్లో శుద్ధీకరించే కేంద్రం లేదు. ప్రత్యేక దృష్టి సారించి ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే సమస్య తీరుతుంది.

**ఆర్వోబీపై వేగం పెంచండి**

కాజీపేట, న్యూస్‌టుడే: వరంగల్ నగరానికి అత్యంత కీలకమైన కాజీపేట కొత్త వంతెన నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. రైలు పట్టాల మీది భాగం అసంపూర్తిగా ఉంది. వాహనాల రద్దీతో పాత వంతెనపై ప్రతి రోజూ సమస్యలు తలెత్తుతున్నాయి. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి చొరవతో గుత్తేదారు నాలుగు లారీలలో గడ్డర్లను తెప్పించారు. మొత్తం గడ్డర్లు త్వరగా తెప్పించి నిర్మాణంలో వేగం పెంచాలని ప్రజలు కోరుతున్నారు.



# కేసీఆర్.. రాహుల్ గాంధీని చూసి బుద్ధి తెచ్చుకో

(మొదటి పేజీ తరువాయి)



చేస్తుంటే కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకున్నారని.. తమను దీవించి పదవులిచ్చిన ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చేందుకు ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. గత ప్రభుత్వంలో కొన్నేళ్లపాటు మహిళా మంత్రి కూడా లేరని గుర్తు చేశారు. కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లపాటు మనసొప్పలేదని, ఎంతో పట్టుదలతో కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేశామన్నారు. "వరంగల్ గడ్డ నుంచి రైతులందరికీ మరోసారి మాట ఇస్తున్నా. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రూ.2లక్షలలోపు రుణమాఫీ వర్తించలేదు. ఇచ్చిన మాట ప్రకారం రుణాలన్నీ మాఫీ చేస్తాం" అని సీఎం ప్రకటించారు.

**ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా?**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చి.. పదేళ్లలో రుణమాఫీ చేయలేదని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆరు నెలల్లోనే రుణమాఫీకి రూ.18వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా? అధికారం ఇస్తే దోచుకోవడం.. ఓడిస్తే ఫామ్‌హౌస్‌లో కూర్చోవడమేనా మీ పని అని ప్రశ్నించారు. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావడం లేదని నిలదీశారు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదన్నారు. రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. మూడుసార్లు అధికారం దక్కకపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారని గుర్తు చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన బాధ్యతను ఎందుకు నిర్వర్తించడం లేదని నిలదీశారు. తెలంగాణను అవమానించిన, వ్యతిరేకించిన ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఊడిగం చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. గెలిపించిన సికింద్రాబాద్ ప్రజలను కిషన్ రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. గుజరాత్‌లో సబర్మతి సుందరీకరణను సమర్థించి.. మూసీ సుందరీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ధ్వజమెత్తారు.

**రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతున్నాం: భట్టి**

అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. హనుమకొండలో ప్రజాపాలన విజయోత్సవ సభలో భట్టి మాట్లాడారు. "వచ్చే పదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల మేర వడ్డీ లేని రుణాలిస్తాం. వారిని లక్షాధికారులను చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చే కార్యక్రమాలను చేపడుతున్నాం. సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసే అవకాశం వారికి కల్పిస్తున్నాం' అని భట్టి తెలిపారు. వరంగల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. డిజిటల్ విధానంలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించారు. కాళోజీ జీవిత విశేషాలను తెలిపేలా కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫొటో ప్రదర్శనను సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు తిలకించారు. కళాక్షేత్రం ముందు ఏర్పాటు చేసిన కాళోజీ విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు.

# అధికారులు తప్పు చేసినా.. చర్యలు తీసుకుంటాం

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**



అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. వెంకరమణ కాలనీ, శంభునికుంట, అమీన్‌పూర్ పెద్ద చెరువు, హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీ, పద్మరావు నగర్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటించిన రంగనాథ్.. స్థానికులతో మాట్లాడారు. అక్కడ భూములు ఆక్రమించి వేసిన లేఅవుట్లు, ఇతర సమస్యలపై పలువురు స్థానికుల రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ 'అమీన్‌పూర్ పెద్ద చెరువుకు సంబంధించి అనేక ఫిర్యాదులు అందాయి. పెద్ద చెరువు అలుగులు, తూములు మూసేయడంతో ఎఫ్‌డీఎల్ పెరిగిందని బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేకమైన టెక్నికల్ బృందంతో సర్వే చేయిస్తాం. సర్వే నివేదిక ఆధారంగా ప్రభుత్వంతో చర్చించి మూడు నెలల్లో ఫలితాలతో మళ్లీ వస్తాం. పద్మావతి లేఅవుట్‌కు సంబంధించి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆక్రమణలకు పాల్పడ్డారని కొందరు మా దృష్టికి తీసుకొచ్చారు. పార్కులు, రోడ్లు కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు వచ్చాయి. విచారణ చేసి నిజం అని తేలితే హైడ్రా చర్యలు తీసుకుంటుంది. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మరిన్ని ప్రాంతాల్లో ఇదే తరహాలో రోడ్లు, పార్కులు, చెరువులు కబ్జాకు గురైనట్లు అన్ని ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటన్నింటిపైనా పూర్తిస్థాయి విచారణ చేస్తాం. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉండడంతో కబ్జాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. చెరువుల పునరుద్ధరణ అనేది ప్రధాన అజెండగా పెట్టుకున్నాం. ఆక్రమణకు గురైన రోడ్లను కూడా పునరుద్ధరిస్తాం. ఆక్రమించిన వారు ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అధికారులు తప్పు చేసినట్లు విచారణలో తేలితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం' అని కమిషనర్ వెల్లడించారు.

# రేవంత్‌రెడ్డి వదురుబోతు తనంతో ఒరిగేదేమీ లేదు..

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**



'శాతగానోనికి మాటలెక్కువ.. చేవలేనోనికి బూతులెక్కువ' అన్నట్లు రేవంత్‌రెడ్డి పరిస్థితి ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. వరంగల్ సభ వేదికగా రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మళ్లీ ప్రజల్లో అసహనం వ్యక్తమవుతోందని, ముఖ్యమంత్రి పదవిలో ఉండీ వీధి రౌడీలా అతడు చేసిన వ్యాఖ్యలపై ప్రజలతోపాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అతడి మాటలను ఖండించారు. అతడి పాపం పోదని.. దుర్భాషను ప్రజల విచక్షణకే వదిలేస్తున్నామని పేర్కొన్నారు. 'పదకొండు నెలల పాలనలో ఆయన నోటి నుంచి బూతులు తప్ప నీతులు రాలేదు. కాంగ్రెస్ విజయోత్సవ సభ అని పేరు పెట్టుకొని చేసింది ఏమీ లేక.. చెప్పుకోవడానికి ఏమీ లేక ఎప్పటి లాగే పిచ్చి మాటలు వదిలిండు' అని హరీశ్‌రావు తెలిపారు. 'ఇక నువ్వు ఎంత గింజుకున్నా లాభం లేదు. అశోక్ నగర్ నుంచి లగచర్ల దాకా.. రైతుల నుంచి లంబాడీ బిడ్డల దాకా నువ్వు చేసిన ఘోరాలు సమసిపోవు. తెలంగాణ ప్రజలు మరిచిపోరు' అని వివరించారు. 'కేసీఆర్.. కేసీఆర్ అంటూ కేసీఆర్ నామస్మరణ చేసినంత మాత్రాన రేవంత్ రెడ్డి నీ పాపం పోదు. కేసీఆర్ వంటి గొప్ప వ్యక్తి జీవితంలో అర్థం కాడు' అని పేర్కొన్నారు. 'తొక్కుకుంటూ తొక్కుకుంటూ వచ్చానని గప్పాలు కొడుతున్నావు. అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ నాయకులను తొక్కినవు. షార్ట్ కట్‌లో అధికారం చేజిక్కించుకొని ప్రజలను తొక్కుతున్నావు' అని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నీ వదురుబోతు తనంతో రాష్ట్రానికి ఒరిగేది ఏమీ లేదు. నీ దుర్భాషను ప్రజల విచక్షణకే వదిలేస్తున్నాం' అని తెలిపారు. కాగా తన తండ్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ తిప్పికొట్టనున్నారు. బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి రేవంత్ వ్యాఖ్యలకు గట్టి కౌంటర్ ఇస్తారని సమాచారం.



## ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించండి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో పర్యటించారు. ఉదయం నాగాలాండ్ రాజధాని కొహిమా నుండి హెలికాప్టర్ లో మొకాక్ చుంగ్ కు చేరుకున్న బండి సంజయ్ జిల్లా డిప్యూటీ కమిషనర్ సువిసీ ఫోజీ ఆధ్వర్యంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. సంపూర్ణతా అభియాన్ లో భాగంగా నీతి అయోగ్ ఎంపిక చేసిన ఆకాంక్షిత జిల్లాల జాబితాలో మొకాక్ చుంగ్ ఒకటి. ఈ నేపథ్యంలో బండి సంజయ్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర పథకాలు, కార్యక్రమాల అమలులో భాగంగా క్షేత్రస్తాయిలో ఎదురవువుతున్న ఇబ్బందులు, ప్రజల నుండి వస్తున్న ఫీడ్ బ్యాక్ ను అడిగి తెలుసుకున్నారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం కేంద్రం నుండి అందించాల్సిన సహకారంపైనా సూచనలు తీసుకున్నారు. జిల్లాలోని విద్య, వైద్యం, వ్యవసాయం, విద్యుచ్ఛక్తి, సంక్షేమం, రవాణా, జల్ శక్తి రంగాలపై ప్రత్యేకంగా సమీక్షించారు. స్కిల్ డెవలెప్ మెంట్, సంక్షేమ పథకాల అమలుపైనా అధికారుల నుండి పలు వివరాలు సేకరించారు. మారుమూల ప్రాంతాల్లో స్టాఫ్ కొరత తీవ్రంగా ఉందని ఈ సందర్భంగా అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. చాలా గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేదని, దీంతో గర్భిణీలు, విద్యార్థులు తీవ్ర అవస్థ పడుతున్న విషయంపై ఆరా తీశారు. జిల్లా కేంద్రంతో నీటి కొరత వేధిస్తోందన్నారు. అట్లాగే స్కిల్ డెవలెప్ మెంట్ ప్రోగ్రాంలో భాగంగా నాగాలాండ్ విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కేంద్రానికి ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదించగా నోట్ చేసుకున్నారు. అసోం రాష్ట్రంతో సరిహద్దు సమస్యపై నిత్యం ఘర్షణలు జరుగుతున్నాయని, వాటిని పరిష్కరించాలని అధికారులు సూచించగా మంత్రి సానుకూలంగా స్పందించారు.




## పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట..

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

వికారాబాద్ జిల్లా లగచర్ల దాడి కేసులో అరెస్టయి చర్లపల్లి జైలులో రిమాండ్‌లో ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి కాస్త ఊరట లభించింది. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో ఈరోజు విచారణ జరిగింది. చర్లపల్లి జైలులో నరేందర్ రెడ్డికి ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని చర్లపల్లి జైలు సూపరింటెండెంట్‌ను ఆదేశించిన న్యాయస్థానం ఇంటి భోజనానికి అనుమతించింది. మరోవైపు రిమాండ్ లో ఉన్న కొడంగల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి జైలు నుంచి అఫిడవిట్ ఇచ్చిన విషయం తెలిసిందే. పోలీసులు తన పేరుతో బయటకు వచ్చిన కన్ఫెషన్ రిపోర్టు తప్పు అని తెలిపారు. కేటీఆర్ గురించి కానీ, ఈ కేసు గురించి కానీ ఎలాంటి స్టేట్మెంట్ పోలీసులు తన నుంచి తీసుకోలేదని, తాను ఏమీ చెప్పలేదు అని వెల్లడించారు. కోర్టుకు వచ్చాక నా అడ్వొకేట్ అడిగితె రిమాండ్ రిపోర్ట్ ఇచ్చారు అని పేర్కొన్నారు. అప్పటి వరకు తనకు అందులో ఏముందో తెలియదు అని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. తాను పోలీసులకు చెప్పనిదే చెప్పినట్లు రాశారు అని కొండగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## కేటీఆర్ ఢిల్లీలో డ్రామాలాడుతున్నాడు

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

చేశారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో అమాయక రైతులు, ప్రజలను అధికారుల పైకి రెచ్చగొట్టింది కేటీఆర్ కాదా? అని ప్రశ్నించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పదేళ్ల పాటు తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌కు అధికారం ఇస్తే ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. లగచర్ల ఘటనకు కారణం కేటీఆర్ అని తేలిందని, అందుకే ఆయన కొత్త డ్రామాలకు తెరలేపారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు రైతుల ముసుగులో కలెక్టర్, అధికారుల మీద దాడి చేశారని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకు పథకం ప్రకారమే ఆ పార్టీ కుట్రలు చేస్తోందన్నారు. లగచర్ల ఘటన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై జరిగిన దాడి కాదని, ప్రజాస్వామ్య పాలనపై జరిగిన దాడి అన్నారు. ప్రభుత్వంపై ఎలాంటి వ్యతిరేకత లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ ప్రజలను రెచ్చగొడుతోందని ఆరోపించారు.



## ఖబడ్దార్ రేవంత్‌రెడ్డి.. రాకెట్ వేగంతో తిరిగొస్తా

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

ఖబడ్దార్ రేవంత్ రెడ్డి.. మళ్లీ రాకెట్ వేగంతో తిరిగి వస్తానని లగచర్ల ఘటన కీలక నిందితుడు సురేశ్ అన్నాడు. వికారాబాద్ జిల్లా లగచర్లలో ఇటీవల కలెక్టర్, అధికారులపై రైతులు దాడి చేసిన వార్త సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో పోలీసులు పలువురు నిందితులను అరెస్ట్ చేశారు. ఘటన జరిగిన నాటి నుంచి సురేశ్ పరారీలో ఉన్నాడు. అతను ఈ రోజు పోలీసుల ఎదుట లొంగిపోయాడు. పోలీసులు అతనిని స్టేషన్‌లోకి తీసుకువెళుతున్న సమయంలో మీడియా అతనిని కొద్ది దూరం వెంబడించింది. అతను మీడియాతో మాట్లాడే ప్రయత్నం చేయడంతో ఓ పోలీస్ అతనిని లోనికి లాక్కెళ్లాడు. పోలీస్ లోనికి లాక్కెళుతున్న సమయంలోనూ అతను వెనక్కి తిరిగి... 'నేను ప్రశ్నించే గొంతుకను.. మళ్లీ రాకెట్ వేగంతో తిరిగి వస్తా.. రైతుల పక్షాన మళ్లీ పోరాడుతాను. ఖబడ్దార్ రేవంత్ రెడ్డి' అన్నాడు.



# అబద్ధాల పునాదులపై రేవంత్ పాలన

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ప్రజలు చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వం ముచ్చర్లలో ఫార్మాసిటీకోసం 19వేల ఎకరాలు భూ సేకరణ చేసేందుకు ప్రయత్నించింది. ఫార్మాసిటీలను రద్దు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చారు. ఫోర్త్ సిటీకోసం 30వేల ఎకరాలు అంటున్నారు. ఫోర్త్ సిటీ కోసం రైతుల పొట్ట కొడుతున్నారు. ఫార్మా సిటీ రద్దు అన్నారు.. కొడంగల్‌లో ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారు. లగచర్లలో మా మీద దాడి జరగలేదని కలెక్టరే చెబుతున్నారు. అయినా, రైతులను నానా హింసలకు గురి చేస్తున్నారు. ఎనిమిది నెలలుగా నిరసన తెలుపుతున్న వారిని గుర్తించి పోలీసులు వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. లగచర్ల రైతులు నక్సలైట్లా? వాళ్లేమైనా సంఘ విద్రోహ శక్తులా? నర్మదా, సబర్మతి నదుల్లాగే మూసీ అభివృద్ధి జరగాలి.. అందుకు స్పష్టమైన ప్రణాళిక ఉండాలి. మూసీ ఇరువైపులా ఇళ్లను కూల్చి భూములను రియల్ ఎస్టేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోంది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేరుతున్నాయా? అనేది ముఖ్యమంత్రే చెప్పాలి. ప్రధాని మోదీని విమర్శించే స్థాయి సీఎంకు ఉందా? రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? మీ మేనిఫెస్టో ఏమయ్యింది? మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ ఇస్తామన్నారు.. ఇచ్చారా?రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక అత్యధికంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నది ఆటో డ్రైవర్లు. బెల్టు షాపులు రద్దు చేస్తామన్నారు ఏమైంది? రాష్ట్రంలో లిక్కర్ ఏరులై పారుతోంది. రాష్ట్ర ప్రజలకు ఏమిచ్చారని సంబరాలు చేసుకుంటున్నారు?' అని ఈటల రాజేందర్ ప్రశ్నించారు.



www.prajaswaramdaily.com
WWW.PRAJASWARAMDAILY.COM

ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట


# అంతా మా ఇష్టం

## సమయ పాలన పాటించని మండల వ్యవసాయ అధికారులు

### ఇబ్బందులు పడుతున్న రైతన్నలు పట్టించుకోని ఉన్నతాధికారులు

**దౌల్తాబాద్, నవంబర్ 19 (ప్రజా స్వరం) :**

రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలను ఆర్థికంగా ఎదుగుదల చేయడం కోసం వ్యవసాయ రంగాన్ని నూతన టెక్నాలజీ విధానానికి అనుసంధానం చేసే చర్యల్లో భాగంగా వర్షా కాలంలో రైతన్నలు సాగుచేసిన వరి కొయ్యలను తగలబెట్టొద్దని ఆ శాఖ రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ మండల స్థాయి మొదలుకొని డివిజన్, జిల్లాస్థాయి అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేరుగా మండల వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని ప్రకటించారు. కాగా, ప్రతి మంగళవారం వారి పనుల్లో భాగంగా మంత్రి పాల్గొనడం జరుగుతుందని జిల్లా ఉన్నత అధికారులు చెప్పినప్పటికీ.. దౌల్తాబాద్ మండలానికి నూతనంగా వచ్చిన మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ విధులకు హాజరు కాకపోవడం గమనార్హం. దౌల్తాబాద్ మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి మండలంలో అన్నదాతలకు అందుబాటులో ఉండడం లేదని, మండలంలో కోడైకు వస్తున్న విషయం తెలిసిందే. రైతులు ఆఫీసు



చుట్టూ తిరిగి వెనుతిరుగుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌కి కూడా ఆయన హాజరు కాలేదు. మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ఉన్నప్పటికీ మండల స్థాయి అధికారులు హాజరుకాకపోవడం గమనార్హం. రైతులకు ప్రభుత్వం మేలు చేద్దామని సంకల్పం చేస్తున్నప్పటికీ ఇలాంటి అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రభుత్వ ఆశయ సాధనానికి గొడ్డలి దెబ్బగా మారుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయి వ్యవసాయ అధికారులకు మిగతా అధికారుల కంటే 20 శాతం మాత్రమే పని ఉంటుందని మేధావులు తెలిపారు. ఇలాంటి అధికారులు ఉన్నంతకాలం ప్రభుత్వం రైతుల పట్ల ఎన్ని కళ్ళు కన్నా బూడిదల పోసిన పన్నీరులా ఏవో అధికారి పనితీరు కనబడుతుంది. ఈ విషయంపై దుబ్బాక ఏడీఏ మల్లయ్యను సమాచారం కోసం చరవాణి ద్వారా దౌల్తాబాద్ మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ సెలవులో ఉన్నాడా అని ప్రజా స్వరం ప్రతినిధి అడగగా మంగళవారం తాను సెలవులో ఉన్నానని, దుబ్బాక ఏడీఏ మల్లయ్య సమాధానం ఇచ్చారు. ఇలాంటి అధికారుల నిర్లక్ష్యానికి ప్రభుత్వం రైతుల కోసం ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఇలాంటి అధికారులకు రాజకీయ నాయకుల పలుకుబడి ఉన్నట్లుగా అనిపిస్తుంది. రాజకీయ నాయకుల పలుకుబడి ఉన్నట్లయితే వారిని ఇంట్లో కూర్చోబెట్టి జీతం పొందడం ఎంతవరకు సమంజసం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి వారు పొందుతున్న వేతనం ప్రజలు ప్రభుత్వానికి శిస్తు కడుతున్న విషయాన్ని ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న వారు మర్చిపోరాదు. రాజకీయ నాయకులైన ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిందే ఇప్పటికైనా ప్రభుత్వ వేతనాలను పొందే వ్యవసాయ మండల అధికారి తన విధానాన్ని మార్చుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలను అందించాలని అన్నదాతలు డిమాండ్ చేశారు.



## వైద్య కళాశాలను పరిశీలించిన కలెక్టర్

**మెదక్, నవంబర్ 19 (ప్రజాస్వరం) :**

వైద్య కళాశాలలో పారా మెడికల్ డిప్లొమా ఇన్ ల్యాబ్ టెక్నీషియన్, డిప్లమా ఇన్ అనస్తీషియా టెక్నీషియన్ కోర్సులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను కౌన్సిలింగ్ ద్వారా రిక్రూట్మెంట్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మెదక్ పట్టణంలో విస్తృతంగా పర్యటించి వైద్య కళాశాల, పారా మెడికల్ సిబ్బంది నియామకం, నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు భవనం సమకూర్చుటపై సంబంధిత వైద్య కళాశాలను, నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు సంబంధించిన భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ముందుగా వైద్య కళాశాలలో ల్యాబ్‌స్‌ను పరిశీలించి ఎలక్ట్రికల్ వర్క్ త్వరితగతిన పూర్తి చేయాలని, హాస్టల్స్‌లో మరుగుదొడ్లు ఇంకా మిగిలి ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ తాగునీరు వైద్య కళాశాలకు వచ్చేలా చూడాలని సూపరింర్డెంట్ అభ్యర్థన మేరకు మిషన్ భగీరథ అధికారులతో సంప్రదించి సమస్త పరిష్కరించే విధంగా చూస్తామని చెప్పారు. నర్సింగ్ కాలేజ్ ఏర్పాటుకు భవనాన్ని సమకూర్చుటలో భాగంగా బిల్డింగ్ ఓనర్‌తో సంప్రదించి చర్యలు చేపడతామన్నారు. నర్సింగ్ స్టూడెంట్స్ జాయిన్ అవుతున్నారని డిసెంబర్ నాటికి క్లాసులు ప్రారంభించాల్సి ఉందన్నారు. వైద్య కళాశాలలో పారా మెడికల్ సిబ్బంది గతంలో ఇచ్చిన ప్రకటన ఆధారంగా ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్నారని, ఈ నెల 25 లోపు కౌన్సిలింగ్ నిర్వహించి రిక్రూట్మెంట్ చేయాలని సంబంధిత సూపరిండెంట్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కమలాదేవి పాల్గొన్నారు.

## జనగణనలో కులగణన చేపట్టాలి

**- బీసీ సంక్షేమ సంఘం స్టేట్ జనరల్ సెక్రటరీ నందగోపాల్**



**మెదక్, నవంబర్ 19 (ప్రజా స్వరం) :**

జనగణనలోనే కులగణన కూడా చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం స్టేట్ జనరల్ సెక్రటరీ నందగోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 25న హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించే సమరభేరి కరపత్రాన్ని సంఘం కోర్ కమిటీ ఆధ్వర్యంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీల విద్య, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమి లేయర్‌ను తొలగించాలని, బీసీల అభివృద్ధికి ప్రత్యేక పథకాలు రూపొందించాలన్నారు. బీసీలకు సామాజిక రక్షణ, భద్రత కల్పించేందుకు బీసీ యాక్ట్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, రక్షక దళ చైర్మన్ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ ఆలయంలో బండారు శ్రీకాంత్ పూజలు

**గజ్వేల్, నవంబర్ 19 (ప్రజాస్వరం) :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ గుండన్నపల్లిలో నిర్మాణంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయాన్ని మంగళవారం టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు, కార్యదర్శి నాయిని యాదగిరి, మాజీ సర్పంచ్ భాను ప్రకాశ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండన్నపల్లి గ్రామస్తుల ఇలవేల్పు నల్ల పోచమ్మ దేవాలయం నిర్మాణానికి కొంతమంది అడ్డంకులు సృష్టిస్తున్నారని, నల్ల పోచమ్మ దేవాలయం యథా స్థానంలో నిర్మించడానికి తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని గ్రామస్తులకు హామీనిచ్చారు. కార్యక్రమంలో గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు వెంకటరామిరెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, ప్రవీణ్‌గుప్తా, ఫణిధర్, నరేష్, కుమార్, రంగయ్య, సాయిలు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యం ఆరబెట్టొద్దు



**చిన్న శంకరంపేట, నవంబర్ 19 (ప్రజాస్వరం) :**

చిన్న శంకరంపేట మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం జరుగుతుందని దీంతో వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని రైతులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కాళీ ప్రదేశాలలో ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన రైతులకు సూచించారు ప్రమాదాలు జరిగితే ధాన్యానికి సంబంధించిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు, అదేవిధంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలని ఎవరైనా ఫోన్లు చేసి లాటరీలు వచ్చాయని మభ్యపెట్టి డబ్బులు కాల్ చేయడం జరుగుతుందని అదేవిధంగా కొందరు భయభ్రాంతులకు గురిచేసి మీ పేరు డ్రగ్ పార్సిల్‌లో మీ ఆధార్ కార్డు నంబర్ ఉందని భయాన్ని గురిచేసి పెద్ద మొత్తంలో డబ్బులు గుంజే ప్రయత్నం చేస్తున్నారని ఎవరికి ఎలాంటి బెదిరింపు కాల్ వచ్చిన,ఎవరైనా పోలీసులమని చెప్పి వీడియో కాల్ చేసినా కూడా వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని, ఆయన తెలిపారు ఏ పోలీస్ అధికారి కూడా డ్రగ్స్ పేరుతో ఫోన్ చేసి బెదిరింపులకు గురి చేయడం జరగదని, లాటరీ పేరు చెప్పి ముందు కొంత డబ్బును తమ ఖాతాలో జమ చేయాలని చెప్పి మభ్యపెట్టడం జరుగుతుందని ఎవరు కూడా అలాంటి దురాశకు వెళ్లకూడదని ఆయన సూచించారు.



## ఉత్తమ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**శామీర్‌పేట, నవంబర్ 19 (ప్రజా స్వరం) :**

మూడుచింతలపల్లి మండలం కొల్తూరు గ్రామంలో విశ్వకర్మ జాతీయ స్థాయి ఉత్తమ అవార్డు పొందిన వర్ణోజి బాలకృష్ణ గ్రహీతకు ఘన సన్మానించిన మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్‌రెడ్డి, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శశిధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల శిల్ప యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నర్సారెడ్డి, గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి మంచి చేసినవారిని ఎల్లప్పుడూ సమాజంలో మంచి పేరు ఉంటుందని అన్నారు. మున్ముందు సమాజానికి మంచి సేవా కార్యక్రమాలు చేసి పేరు ప్రఖ్యాతలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు అనంత రెడ్డి, వెంకటేష్ మాజీ ఉప సర్పంచ్లు వంగ వెంకటరమణారెడ్డి, జైపాల్ రెడ్డి, నవీన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**నార్సింగి, నవంబర్ 19 (ప్రజా స్వరం) :**



భారతరత్న మాజీ భారత ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతి ఉత్సవాలు నార్సింగి మండల పరిధి గ్రామమైన శేరీపల్లి కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ నుండి గెలిచి ప్రధాని, భారత దేశ తొలి మహిళా ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ అని, దేశం కోసం తన ప్రాణం అర్పించిన మహనీయురాలని వారు కొనియాడారు. ఆధునిక భారత నిర్మాత అని, 'గరీబీ హటావో' అనే నినాదంతో దేశంలో పరిశ్రమల విప్లవం తెచ్చి మధ్య తరగతి నిర్మాత అని గుర్తు చేశారు. ఆమె సేవలు మరవరానివని, నేటి నాయకులు ఆమెను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆదర్శాలను భావి తరాలకు అందించటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు జంగర్ల గోవర్ధన్, మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ బాలాజీ, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు చిన్న కృష్ణా గౌడ్, నర్సింహులుగౌడ్, భరత్, మల్లేశం, రాములు గౌడ్, యూత్ సభ్యులు బాలకృష్ణ గౌడ్, చిన్నబాబు, బాను ప్రసాద్, పూసల శ్రీనివాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం నిర్మూలన కోసం ఇందిరాగాంధీ కృషి



**శామీర్‌పేట, నవంబర్ 19 (ప్రజా స్వరం) :**

ముదుచింతలపల్లి మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి జగన్నాథం మాట్లాడుతూ ఇందిరాగాంధీ పేదలు మహిళల అభ్యున్నతికి విశేష కృషి చేశారన్నారు. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపక్షాల గుండెల్లో నిద్రపోవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మహేష్, వైద్యనాథ్, బసవరెడ్డి, రవీందర్‌నాయక్, రాజేంద్రప్రసాద్, బాలనరసింహ, వీరేశం గుప్తా, నర్సింహ, జైపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, గోపి, వెంకటనరసింహారెడ్డి, శ్రీకాంత్, సందీప్, రామస్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో రేవంత్ ఎక్కడున్నాడు..



**మెదక్, నవంబర్ 19 (ప్రజా స్వరం) :**


ప్రాంతం వాడు మోసం చేస్తే పాతి పెట్టాలని కాళోజీ చెప్పినట్టు చేయాల్సి వస్తే అందరి కంటే ముందు రేవంత్ రెడ్డినే చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరంగల్ బహిరంగ సభలో కిషన్‌రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి అని, ఉద్యమం సమయంలో ఆయన ఎక్కడున్నాడని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీ ఎత్తిన బుడ్డర్ ఖాన్ నువ్వు తెలంగాణ గురించి మాట్లాడటమా అన్నారు. తెలంగాణ సాధన కోసం పోరు యాత్ర చేసింది కిషన్ రెడ్డి అని, పార్లమెంటులో బిల్లు పాస్ కావాలని నిరాహార దీక్ష చేశారన్నారు. తెలంగాణ కోసం 1300 మంది ఆత్మ బలిదానాలు చేసుకుంటే.. నువ్వే సోనియా గాంధీని బలి దేవత అని అన్న మాటలు మరిచిపోయావేమో కానీ, తెలంగాణ సమాజానికి గుర్తుందన్నారు. తెలంగాణ గడ్డ మీద సోనియమ్మ సంతకంతో ఇచ్చిన వాగ్దానాలు నిలుపుకోకపోతే సోనియాకు తెలంగాణ గడ్డపై అడుగుపెట్టే నైతికత లేదు మీకు ఎట్ల సమాధానం చెప్పాలో ప్రజలు నిర్ణయిస్తారన్నారు.

## ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగించాలి

### కాంగ్రెస్ పార్టీ దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పడాల రాములు

**దౌల్తాబాద్, నవంబర్ 19 (ప్రజాస్వరం) :**

దివంగత ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగిద్దామని దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పడాల రాములు అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ పరిపాలనలో తనదైన శైలిలో ముద్రవేసి ప్రపంచంలోనే ఉక్కు మహిళగా పేరుగాంచారన్నారు. ఎన్నో సంస్కరణలు అమలుచేసి దేశంలో బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం పనిచేశారు. మెదక్ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొంది ప్రధాన మంత్రి పదవి చేపట్టడం ఉమ్మడి మెదక్ జిల్లాకు గర్వకారణం అన్నారు. దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు చెందిన గూడులేని ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలు, భూమి పంపిణీ చేశారు. అలాగే వ్యవసాయం అభివృద్ధి కోసం పేద రైతులకు ఎడ్లు బండి పంపిణీ చేశారు. చివరకు దేశం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేశారు. అలాంటి త్యాగదనుల కుటుంబం రాహుల్ గాంధీ నాయకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ప్రజా పాలన అందివ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బందారు లాలు, మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, నాయకులు నందం, కాసిం, ఎల్లయ్య, బ్యాగరి రాజు, దాకోల్ల ఆంజనేయులు గౌడ్, మహేష్, నర్సింలు, అంజత్, కొన యపల్లి శ్రీనివాస్, సంబారపు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యాభివృద్ధికి సహకరించాలి

### కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్



**దౌల్తాబాద్, నవంబర్ 19 (ప్రజా స్వరం) :**

విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి సహృదయంతో మనమందరం సహకరించాలని కాంగ్రెస్ పార్టీ గొల్లపల్లి గ్రామ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండలం గొల్లపల్లి, ఉదయ్ పూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు 50 కుర్చీలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఫలితాలు సాధించాలంటే మౌలిక వసతులు కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడం కోసం గ్రామస్తులందరూ సహకరించాలన్నారు. రాబోయే తరాలకు ఆస్తులు సంపద కంటే ముఖ్యంగా చదువును అందించాలని, అప్పుడే వాళ్ళ జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు కింద కూర్చోకుండా వారికి కుర్చీలు బహుకరిస్తే వినియోగంలోకి రావడంతో పాటు చిన్నారులకు ఎంతో మేలు చేకూరుతుందని భావించి అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారులకు కుర్చీలను అందజేశామన్నారు. అనంతరం అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ పాఠశాలలో చదువుకునే చిన్నారులకు కుర్చీలు అందించడం పట్ల బండారి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్ నర్సవ్వ, ఆశా వర్కర్ భాగ్యలక్ష్మి, నాయకులు మహేష్, శ్రీకాంత్, కుమార్, అశోక్ పాల్గొన్నారు.



# హైన దాడిలో లేగదూడ మృతి...

**బాధిత రైతును ప్రభుత్వ ఆదుకోవాలన్న తోటి రైతులు...**

**ప్రజాస్వరం ప్రతినిధి, చిగురుమామిడి:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన వంతడుపుల వెంకటస్వామి అనే యువ రైతుకు చెందిన లేగ దూడపై హైన దాడి చేయగా తీవ్ర గాయాలతో మంగళవారం మృతి చెందినట్లు బాధిత రైతు వెంకటస్వామి తెలిపారు. వ్యవసాయ పొలం వద్ద కట్టేసిన లేగ దూడపై మంగళవారం తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో హైన దాడి చేసినట్లు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు వెంకటస్వామి తెలిపారు.దాదాపు 20వేల రూపాయల విలువచేసే లేగ దూడ మృత్యువాత పడినట్లు బాధిత కుటుంబ సభ్యులు బోరున విలపించారు.బాధిత రైతు వెంకటస్వామిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని తోటి రైతులు కోరుతున్నారు.



# పాఠశాలల్లోని సమస్యలు పరిష్కారానికి చొరవ చూపండి

**ఎమ్మెల్యే కవ్వంపల్లికి ఎంఇఓ రామయ్య వినతి**

**ప్రజాస్వరం ప్రతినిధి, గన్నేరువరం :**

గన్నేరువరం మండల పరిధిలోని పాఠశాలల్లోని సమస్యలు, మౌలిక సదుపాయాల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ తెలిపినట్లు ఎంఈఓ రామయ్య తెలిపారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి , సమస్యలు విన్నవించి నట్లు ఎంఈఓ రామయ్య తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని పాఠశాలలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కవ్వంపల్లి సానుకూలంగా స్పందించారని ఎంఇఓ రామయ్య తెలిపారు.

# దివ్యాంగుల ప్రతిభ, స్ఫూర్తి పలువురికి ఆదర్శం



**క్రీడా పోటీల్లో మేయర్ వై.సునీల్ రావు**

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**



దివ్యాంగులు చాటుతున్న ప్రతిభ, స్ఫూర్తి పలువురికి ఆదర్శనీయమని నగర మేయర్ వై.సునీల్ రావు అన్నారు. వచ్చే నెల 3న దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో దివ్యాంగులకు ఆటలు, క్రీడా పోటీలు నిర్వహించారు. మహిళలు పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నగర మేయర్ వై.సునీల్ రావు, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై జెండా ఊపి క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సునీల్ రావు మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. పోటీల్లో దివ్యాంగ క్రీడాకారులు మంచి ప్రతిభ చాటారని, వారు రాబోయే రోజుల్లో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు పీఈటీలు చొరవ చూపాలని అన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కరీంనగర్ నుండి పోటీల్లో పాల్గొన్న దివ్యాంగులు రాష్ట్రస్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు. దివ్యాంగులు చదువుకునే పాఠశాలల్లో ఎటువంటి సౌకర్యాలు కావాలన్నా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు దివ్యంగ విద్యార్థులు పాడిన పాటలు, నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్, మాజీ మేయర్ రవీందర్ సింగ్, రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు పెంద్యాల కేశవ రెడ్డి, లయన్స్ క్లబ్ బాధ్యులు చిరుదం సురేష్, పారేళ్ల శ్రీనివాస్, శరత్ కృష్ణ, సిడిపివోలు సబిత, కస్తూరి, శ్రీమతి పాల్గొన్నారు.

# గీత కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించిన గౌడ సంఘం నాయకులు

**ప్రజాస్వరం ప్రతినిధి, గన్నేరువరం :**



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన గౌడ కల్లుగీత కార్మికుడు కక్కెర్ల కృష్ణస్వామి ఇటీవల వృత్తిలో భాగంగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి పడి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గ గౌడ సంఘం చైర్మన్ మార్క అనిల్ గౌడ్ పరామర్శించారు.ఈ సందర్భంగా కృష్ణ స్వామి మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని వారిని ఓదార్చారు.అధైర్య పడద్దని ప్రభుత్వం ఆదుకునే అండగా నిలుస్తామని వారికి ధైర్యం చెప్పారు.అనంతరం మీడియాతో అనిల్ గౌడ్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఎక్స్గ్రేషియో,దహన సంస్కారాలకు బీసీ సంక్షేమ శాఖ ద్వారా 25వేల రూపాయలు అందించే విధంగా స్థానిక శాసనసభ్యులు బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వృత్తిలో ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షన కవచాలు సేఫ్టీ మోకులను శిక్షణ పొందిన తర్వాత వాటిని అందించిన గౌడ కల్లుగీత కార్మికులు తప్పకుండా ఉపయోగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండల గౌడ సంఘం మండల అధ్యక్షుడు బొమ్మగాని వెంకటేశం గౌడ్, హుస్నాబాద్ నియోజకవర్గ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్,బుర్ర శ్రీనివాస్ గౌడ్,కార్యదర్శి గట్టు రాములు గౌడ్,ఆకుల పృథ్వి గౌడ్, కక్కెర్ల రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.



# చిగురుమామిడి ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి...

**రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని సూచన..**

**ప్రజాస్వరం ప్రతినిధి, చిగురుమామిడి:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ మంగళవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఉన్న రోగులను పరిశీలించి వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న మందుల వివరాలను,ఏ ఎమ్ ఆర్ అవగాహన కార్యక్రమాల గురించి మండల వైద్యాధికారి దాస్ ను అడిగి తెలుసుకున్నారు.మెడికల్ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పారువేయకుండా పలు సూచనలు సలహాలు చెప్పారు.హాజరు పట్టికను, పరిశీలించి ,ఆస్పత్రి ఉద్యోగులు సమయపాలన పాటించాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.



# పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా పోస్టర్లు ఆవిష్కరణ

**ప్రభుత్వం ముదిరాజ్ కులస్థులను బీసీ ఏ లోకి మార్చాలని నేతల విజ్ఞప్తి**

**ప్రజాస్వరం ప్రతినిధి, తెలంగాణ బ్యూరో :**

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని గుండ్లపల్లి లో పోస్టర్లు ఆవిష్కరించారు.ఈసందర్భంగా గన్నేరువరం మండల ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు చింతల రవి మాట్లాడుతూ నవంబర్ 21, 2014 నాడు ఆవిర్భవించిన సంఘం అని, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావం నుండి నేటి వరకు ప్రభుత్వం ను మెప్పించి, ఒప్పించి తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల జీవితాలలో గణనీయమైన మార్పు తీసుకువచ్చిన సంఘమని తెలిపారు. ప్రతి గ్రామంలో, పట్టణంలో, జిల్లా కేంద్రము రాష్ట్ర కేంద్రంలో ముదిరాజు జెండా ఎగురవేస్తూ , ర్యాలీ సంబరాలతో తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు మరియు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించుకుందాని పిలుపునిచ్చారు .ప్రభుత్వం చేపడుతున్న కులగణనలో ముదిరాజులు తమ కులం పేరుతో నమోదు చేయించుకోవాలని చింతల రవి సూచించారు. తాము గత కొన్ని సంవత్సరాలుగా ముదిరాజులను బీసీ డీ జాబితా నుండి బీసీ ఏ లోకి మార్చాలని ప్రభుత్వాలను కోరుతున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి ముదిరాజ్ కులాన్ని బీసీ డీ నుండి బీసీ ఏ లోకి మార్చాలని చింతల రవి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు గూడెల్లి తిరుపతి తో పాటు గూడెల్లి మల్లేశం, బొజ్జ శ్రీనివాస్ , గట్టు నాగయ్య , శ్రీనివాస్ , బోయిని కుమార్ ,అంజయ్య, చింతల రాజ నర్సు, చింతల మహేష్, మరియు వివిధ గ్రామాల ముదిరాజ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ సేవలు చిరస్మరణీయం





## ఇందిరా గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

**ప్రజాస్వరం ప్రతినిధి, ఇల్లంతకుంట:**

భారత దేశానికి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఇందిరాగాంధీ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రత కోసం ఇందిరాగాంధీ చేసిన కృషి,త్యాగం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. దేశ రక్షణ,శాంతి భద్రతల కోసం ఆమె తీసుకున్న చర్యలు అమోఘమని ఆయన పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఇందిరాగాంధీ అహరహం పాటుపడ్డారని కొనియాడారు. దేశంలో పేదరికాన్ని కూకటి వేళ్లతో పెకిలించేందుకు చిత్తశుద్ధితో కృషి చేశారన్నారు. అందులో భాగంగానే గరీబీ హఠావో పథకాన్ని ప్రవేశపెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా పేదప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడంలో ఇందిరాగాంధీని మించిన వారు లేరన్నారు. భూసంస్కరణలు, రాజ భరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ వంటి అనేక సంచలన నిర్ణయాలు ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.1975 లో ఇండ్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లతోపాటు భూమి లేని నిరుపేదలకు భూములిచ్చారని ఆయన వివరించారు.గతంలో మనం నిర్బంధాల మధ్య ఇందిరా గాంధీ విగ్రహావిష్కరణలు చేసుకున్నామని, ఇవాళ స్వేచ్ఛా పూరిత వాతావరణంలో ఇక్కడ ఇందిరమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆ మహనీయురాలి ఆశయ సాధనకు మనందరం కృషి చేయాలని ఆయన కోరారు. ఇక్కడ ఇందిరమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన అంతగిరి బాలపోషయ్యను ఎమ్మెల్యే అభినందించారు. ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనురాధ మాట్లాడుతూ రెండేళ్ల కిందట గన్నేరువరం మండల కేంద్రంలో పోలీస్ నిర్బంధాల మధ్య కోర్టు పర్మిషన్ తో జరుపుకున్నామని, అది బాధాకర సంఘటని చెప్పారు. టీపీసీసీ అధ్యక్షులుగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి మన నియోజకవర్గంలో పాదయాత్ర చేసినప్పుడు తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో వారి చేతుల మీదుగా ఇందిరా గాంధీ విగ్రహావిష్కరణ చేసుకున్నామని ఆమె గుర్తు చేశారు. ఈరోజు ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఘనంగా ఇందిరా గాంధీ విగ్రహావిష్కరణ చేసుకోవడం శుభపరిణామని ఆమె పేర్కొన్నారు. దేశంలో మహిళలకు అన్ని రంగాల్లో సమాన హక్కులు కల్పిస్తూ మహిళలకు విద్యను అందించడానికి ఇందిరాగాంధీ చేసిన కృషి శ్లాఘనీయమన్నారు. ఇందిరమ్మ బాటలోనే మన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కూడా అదే బాటలో విద్య, వైద్యం విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి ఉత్తమ ఫలితాలు సాధనలో మానకొండూర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపడమే మన లక్ష్యమన్నారు. గతంలో పల్లె పల్లెకు కవ్వంపల్లి గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించి ప్రతి ఇంటికి తిరిగామని, మనల్ని ఆదర్శంగా తీసుకొని చాలా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఈ కార్యక్రమం కొనసాగించారని డాక్టర్ అనూరాధ తెలిపారు.సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్వోసీల విషయంలో ఎవరూ వచ్చినా ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉంటారని, ఏ నాయకుడి రికమండేషన్ లేకుండా ఎవరైనా ఆఫీస్ కి వచ్చి పని చేయించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి, ఇల్లంతకుంట మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్యమహేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్, విగ్రహాదాత అంతగిరి బాల పోషయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట పాల్గొన్నారు.




# ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ప్రజాస్వరం ప్రతినిధి, కరీంనగర్:**

ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరి అని, ప్రతి ఒక్కరూ వాటిని వినియోగించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా యూనిసెఫ్ ఆధ్వర్యంలో మానకొండూరులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన ఊరంతటికి ప్రమాదకరమని అన్నారు. వీటివల్ల అనేక ప్రాణాంతక వ్యాధులు సంభవిస్తాయని పేర్కొన్నారు. మూత్రశాలలు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. మరుగుదొడ్డి వినియోగించిన అనంతరం వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం వంటివి తప్పనిసరి అని విద్యార్థులకు తెలిపారు. మరుగుదొడ్ల వినియోగంపై గ్రామస్తులకు అవగాహన కలిగించాలని విద్యార్థులను కోరారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ మరుగుదొడ్లను వినియోగించడమే కాకుండా శుభ్రపరచడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పాఠశాలల్లోని మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ కోఆర్డినేటర్ కిషన్ స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఎంపీడీవో వరలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
మంగళవారం 19 నవంబరు 2024 | www.prajaaswaramdaily.com | 2 pm

# ఇందిరాకు సీఎం నివాళి



హైదరాబాద్ : భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న దివంగత ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహా నేతకు నివాళులర్పించారు. ఉక్కు మహిళ ఇందిరా గాంధీ గారి జయంతి పురస్కరించుకుని నిర్వహించుకునే 'జాతీయ సమైక్యతా దినోత్సవం' సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## దశ-దిశ మార్చేందుకు వస్తున్నా

### సీఎం రేవంత్‌రెడ్డి నేడు వరంగల్ లో పర్యటన



హైదరాబాద్: "తెలంగాణ చైతన్యపు రాజధాని.. కాళోజీ నుంచి పీవీ వరకు.. మహనీయులను తీర్చిదిద్దిన నేల.. స్వరాష్ట్ర సిద్ధాంతకర్త.. జయశంకర్ సార్‌కు జన్మనిచ్చిన గడ్డ.. హక్కుల కోసం వీరపోరాటం చేసిన సమ్మక్క - సారలమ్మలు నడయాడిన ప్రాంతం.. దోపిడీకి వ్యతిరేకంగా.. పిడికిలి బిగించిన చాకలి ఐలమ్మ యుద్ధ క్షేత్రం వరంగల్. వీరందరి స్ఫూర్తితో.. మనందరి భవిత కోసం వరంగల్ దశ-దిశ మార్చేందుకు నేడు వస్తున్నాను" అని రేవంత్ పేర్కొన్నారు.
తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటనకు వెళ్లారు. ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాల్లో పాల్గొనేందుకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ఆయన బయల్దేరి వెళ్లారు. ఈ నేపథ్యంలో 'ఎక్స్'లో ఆయన ఓ పోస్ట్ పెట్టారు.

# ఇందిరాపై నెగెటివ్ సినిమాలు

ఉద్దేశ్యపూర్వకంగా కొందరు మేకర్స్ దేశ తొలి మహిళా ప్రధానిని నెగెటీవ్‌గా చూపిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. దేశాభిమానం లేనివారే ఇందిరా గాంధీపై విమర్శలు చేస్తున్నారని అన్నారు.

## ఇవి దేశాభిమానం లేనివారి విమర్శలు

## దేశ సమగ్రత కోసం మాజీ పీఎం ప్రాణ త్యాగం

## డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్: మాజీ ప్రధానిపై తప్పుడు ప్రచారం చేస్తూ దేశాన్ని విభజించి లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచస్థాయిలో భారత్‌ను నిలబెట్టడంతో దివంగత మాజీ ప్రధాని ఇందిరా పాత్ర కీలకపాత్ర పోషించారన్నారు. దేశ సమగ్రత కోసం ప్రాణాలు విడిచారన్నారు. ఆమెపై నెగెటివ్‌గా సినిమాలు తీసే వారికి కౌంటర్ ఇచ్చారు.
దేశ సమగ్రతపై అవగాహన లేనివారు కావాలని సినిమాలు చేస్తున్నారని మండిపడ్డారు. గతం గురించి తెలియని వారు ఇందిరా చరిత్రను వక్రీకరిస్తున్నారని చెప్పారు. గతం గురించి తెలిసినవారు ఆమెకు చేతులు ఎత్తి నమస్కరిస్తారని తెలిపారు. బీజేపీ నేతలు ఊహల్లో బతుకుతున్నారని విమర్శించారు. దేశాన్ని విభజించి రాజకీయంగా లబ్ధి పొందే కుట్రపన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ చెప్పిన ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పేదల అకౌంట్లలో రూ. 15 వేలు వేస్తామని మోసం చేశారన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తితో తాము మహిళలకు పథకాలు అందిస్తున్నామన్నారు. అధికారంలోకి రాగానే మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని వెల్లడించారు. బలహీన వర్గాల కోసమే సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్నామని తెలిపారు. యావత్ భారత దేశం తెలంగాణ వైపు చూస్తున్నదని వెల్లడించారు. అన్ని వర్గాలకు ప్రభుత్వ పథకాలు సమానంగా అందాలనేది సర్వే ఉద్దేశమన్నారు.



# మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డికి ఊరట

## ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలని హైకోర్టు ఆదేశం

హైదరాబాద్: బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట కలిగింది. చర్లపల్లి జైలులో నరేందర్‌రెడ్డికి ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలన్న పిటిషన్‌పై విచారణ చేపట్టింది. తోటి ఖైదీలతో కాకుండా పట్నం నరేంద్‌రెడ్డికి ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలని ఆదేశించింది. అలాగే ఇంటి భోజనానికి అనుమతించాలని కూడా హైకోర్టు చెప్పింది.

## యోగి బుల్డోజర్ కు.. రేవంత్ బుల్డోజర్ కు

# చాలా తేడా?

పాతబస్తీలో ఒక్క బిల్డింగ్ కూలగొట్టే దమ్ముందా? అని సవాల్
కాళ్లు విరగ్గొడతామని ఓవైసీ అంటున్నారు?
కేటీఆర్ అరెస్టు కు గవర్నర్ పర్మిషన్ ఎందుకు..
ఎంపీ అర్వింద్

హైదరాబాద్ : బీజేపీ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. యోగి బుల్డోజర్.. రేవంత్ బుల్డోజర్ చాలా తేడా ఉందన్నారు. పాతబస్తీలో ఒక్క బిల్డింగ్ ను కూలగొట్టే ధైర్యముందా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పాతబస్తీకి వస్తే కాళ్లు విరగ్గొడతానని ఓవైసీ హెచ్చరిస్తున్నారన్నారు. కేటీఆర్ ను అరెస్టు చేయడానికి గవర్నర్ పర్మిషన్ ఎందుకు అని అన్నారు. కావాలనే రియల్ ఎస్టేట్ ను రేవంత్ దెబ్బతిస్తున్నారన్నారు.





## నాలుగు రోజులు గడువివ్వండి

### ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ

### వాట్సాప్ ద్వారా ఒంగోలు పోలీసులకు సమాచారం

**హైదరాబాద్ :** విచారణకు హాజరయ్యేందుకు నాలుగు రోజులు గడువు కోరారు దర్శకుడు రాంగోపాల్ వర్మ. ఈ మేరకు ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ కు వాట్సాప్ ద్వారా సమాచారం ఇచ్చారు. విచారణకు హాజరు కావాలని ఈనెల 19వ తేదీన 41 –ఏ నోటీసులు ఇచ్చారు. అయితే కేసు కొట్టివేయాలని హైకోర్టును వర్మ ఆశ్రయించారు. ఈ పిటిషన్ న్యాయస్థానం కొట్టి వేయడంతో ఆయన తప్పనిసరిగా హాజరుకావాల్సి ఉంది. తాజాగా మరో నాలుగు రోజులు గడువు కావాలని కోరారు. వ్యూహం సినిమా సమయంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ పై నెగెటివ్ గా పోస్టులు పెట్టారని ఇటీవల ఒంగోలు పోలీసులు.. దర్శకుడు రాంగోపాల్ వర్మకు నోటీసులు ఇచ్చి ఈరోజు విచారణకు హాజరు కావాలన్నారు.



# రాష్ట్రపతిని కలిసేందుకు లగచర్ల బాధితుల ప్రయత్నం

## ఢిల్లీలోనే ఉన్నారు
## ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ, మహిళ, మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదులు

న్యూఢిల్లీ : వికారాబాద్ జిల్లాకు చెందిన లగచర్ల బాధితులు ఇంకా ఢిల్లీలోనే ఉన్నారు. రాష్ట్రపతిని కలిసేందుకు యత్నిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రపతి కార్యాలయానికి సమాచారం ఇచ్చిన బీఆర్‌ఎస్ నేతలు, బాధితుల తరఫున ద్రౌపతి ముర్ము అపాయింట్మెంట్ కోరారు. రాష్ట్రపతికి గోడు చెప్పుకునేందుకు ఢిల్లీలోనే ఉంటామన్నారు. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ మహిళ, మానవ హక్కుల జాతీయ కమిషన్ను కలిసిన బాధితులు రాష్ట్రప్రభుత్వంపై బలవంతపు భూ సేకరణ దాడులు, అక్రమ అరెస్టులపై ఫిర్యాదు చేశారు.

